పుట్టిన రోజున మొక్కలు నాటడం అందరూ సాంప్రదాయంగా నేర్చుకోవాలి ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్

విశాలాంధ్ర-శృంగవరపుకోట :గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కర్రి లక్ష్మీ చైతన్య లహరి, జూనియర్ అసిస్టెంట్ చెల్లూరి గురు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్.టీ.సీ.డిపో మేనేజర్ కోటంశెట్టి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన రోజున పది మొక్కలు నాటడం అందరూ పాటించదగ్గ మంచి పర్యావరణ సాంప్రదాయం అన్నారు. జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ, అర్చకుడు ఎ.రాజగోపాల్, తెలుగు పండిత్ వి.మల్లేశ్వర్రావు, కర్రి శ్రీనివాసరావు, ప్రణీత్, బి.హృషీకేశ్, లాస్యశ్రీ పాల్గొన్నారు.

ఎన్‌సిసి యూనిట్ ను పర్యవేక్షించిన బెటాలియన్ కమాండ్ ఆఫీసర్ నీరజ్ కుమార్

విశాలాంధ్ర- శృంగవరపుకోట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సిసి యూనిట్‌ను 13(ఎ) ఆంధ్ర బెటాలియన్ కమాండ్ ఆఫీసర్ నీరజ్‌కుమార్ శనివారం ఆకస్మాత్తుగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా యూనిట్ లో ఉన్న 50 మంది ఎన్సిసీ క్యాడెట్స్ నుండి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు మాట్లాడుతూ ఎన్సిసి సర్టిఫికెట్ పొంది విద్యార్థులు నేవీ, ఆర్మీ లకు సెలెక్ట్ అవుతున్నారని. గడచిన రెండు సంవత్సరాల నుండి అగ్నిపత్‌కు ఈ కళాశాల నుండి సెలెక్ట్ అయ్యారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఆఫీసర్ ఎస్ కె వలి ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ కే వాసుదేవరావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సుధీర్, ఎన్ఎస్-ఎన్‌పిఓ డాక్టర్ జి.ఈరన్న, చల్లా శ్రీనివాసరావు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాహితీ లోకంలో వెలుగులు పూయించిన సృజనామూర్తి శేషశాయి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శేషశాయి అసమాన పద్య కవితా ధురంధరుడు అని మానాప్రగడ శేషశాయి స్మారక పురస్కార గ్రహీత డాక్టర్ కట్టమూరి చంద్ర శేఖరం పేర్కొన్నారు. ఆదివారం తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురజాడ విద్యాసంస్థల యందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల పాటు తెలుగు, సంస్కృత సాహిత్యాలను తనదైన శైలితో ప్రభావితం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి శేషశాయి అని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సముద్రాల గురుప్రసాద్ మాట్లాడుతూ శేషశాయి విజయనగర సాహితీలోకంలో వెలుగుపూలు పూయించిన సృజనామూర్తి అని, అందమైన మాటలతో పద్యాలను పరవళ్లు తొక్కించారని, వరకు దక్షిణాపథానికే తలమానికమైన విజయనగర ప్రభుత్వ మహారాజా సంస్కృత కళాశాలకు అధ్యక్షులుగా వ్యవహరించి సంస్కృత సరస్వతిని సకలోపచారాలతో చక్కని పూలపల్లకిలో ఆకొస నుండి ఈకొస దాకా ఊరేగించారని అన్నారు. 2024 సంవత్సరానికి గాను మానాప్రగడ శేషశాయి స్మారక పురస్కారాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ గేదెల తిరుపతితో కలసి తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురుప్రసాద్, జక్కు రామకృష్ణలు డాక్టర్ కట్టమూరికి ప్రదానంచేసారు. తొలుత రాజాం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వప్నహైందవి జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజీ, లయన్స్‌క్లబ్ పూర్వ అధ్యక్షులు పులిపాటి రామారావు, మానాప్రగడ సాహితి, సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు జన్మదిన వేడుకలు

పాల్గొన్న మండల వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-వేపాడ : వేపాడ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దొగ్గ సత్యవం తుడు (సతీష్) పుట్టినరోజు వేడుకలలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, అభిమానులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.ముందుగా ఎంపీపీ సత్యవంతుడికి పుష్పగుచ్ఛం అందించి దుస్సాలువ కప్పి సత్కరించారు,అనంతరం కేకు కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. తన జన్మదిన వేడుకల్లో పాల్గొని అభినందించిన నాయకులందరికీ పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరావు సోంపురం ఎంపీటీసీ సభ్యులు ఆకుల సత్తిబాబు,చామంతులు గంగాధర్ మెరపల సత్యనారాయణ,జేఏసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను చామలాపల్లి సర్పంచ్ కోల సతీష్, నాయకులు రుద్ర వెంకట్రావు, బొద్దు శ్రీను, నిరుజోగి శ్రీను, చప్పగడ్డి రమణ,దివదారి శేఖర్, తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఫ్రెండ్స్ ఫైనార్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మ్యూజిక్ ఫెస్టివల్



విశాలాంధ్ర- విజయనగరం టౌన్ : పట్టణం లోని కొత్తపేట బుక్కావీధి ఆర్య సోమయాజుల కాశీపతిరావు స్మారక భవనం ధవళకనవేదికపై శనివారం ఫ్రెండ్స్ ఫైనార్ట్స్అసోసియేషన్ ఆధ్వర్యంలో మ్యూజిక్ ఫెస్టివల్స్ ప్రారంభించారు. మొదటిరోజు 680వ కార్యక్రమంలో భాగంగా జరిగిన ప్రాతాక్రుష్ణమూర్తి గాత్రం సంగీత కచేరి ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. ముందుగా సరసాక్షినీపై వర్ణంతో ప్రారంభించి సిద్ధి వినాయకం భజేహం, అఖిలాండేశ్వరి క్రుతులను, త్యాగరాజ కృతులు గానంచేసారు. ఎం.శ్యామ్ నీలాద్రి రావు వయోలిన్, అంతర్జాతీయ కళాకారుడు డాక్టర్.పత్రిసతీష్ కుమార్ మ్రుదంగంతో సహకరించిసభ రక్తి కట్టించారు. కళాకారులను సంస్థ అధ్యక్షుడు ధవళసర్వేశ్వరరావు, కార్యదర్శి టి.మహేశ్వరరావు, సన్యాసిరావు, మోదేకుర్తి శ్రీనివాసరావులు శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

అక్రమంగా మద్యం సీసాలు తరలిస్తున్న వ్యక్తిపై ఎస్ఈబి పోలీసులు కేసు నమోదు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్ కోట పట్టణం నుంచి మండలంలోని తిమిడి గ్రామానికి అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాలు పట్టుకున్నట్లు ఎస్ఈబి ఎస్ ఐ జి ఫణీంద్ర బాబు తెలిపారు. ఈ విషయంపై శనివారం ఆయన మాట్లాడుతూ ఎస్ ఈ బి డీఎస్ఈవో డివిజి రాజు ఆదేశాల మేరకు సిఐ సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో భాగంగా 18 మద్యం సీసాలు తరలిస్తుండగా పట్టుకున్నామని తెలిపారు. వీటిని ఎస్ కోట మండలం తిమిడి గ్రామానికి చెందిన కోరువాడ ఈశ్వర్ రావు అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తుండగా పట్టుకొని మద్యం సీసాలతో పాటు పాటు ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. సదరు ఈశ్వరరావు పై కేసు నమోదు చేశామని తెలిపారు ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ పిసి శివకుమార్లు ఉన్నారు. ..

రాత్రి 11గంటల తరువాత వ్యాపారాలు ముగించాల్సిందే ...

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లాలోని ముఖ్య పట్టణాల్లో రాత్రి 11గంటల తరువాత ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో సంచరించినా, వ్యాపారాలు సాగించినా వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా కొన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టణాల్లో రాత్రి 11గంటల తరువాత ఎటువంటి వ్యాపారాలు నిర్వహించకుండా, అన్ని రకాల వ్యాపారాలను బంద్ చేయాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేసారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యాపారాలు సాగిస్తే వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో ఎక్కువగా యువత పట్టణాల్లో సహేతుకరమైన కారణాలు లేకుండా విచ్చలవిడిగా తిరుగుతున్నారన్నారు. రాత్రి గస్తీ, పెట్రోలింగు నిర్వహించే పోలీసు సిబ్బంది, అధికారులు ఇటువంటి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. ఇందులో భాగంగా రాత్రి గస్తీ, పెట్రోలింగు నిర్వహించే అధికారులు, సిబ్బంది బస్టాండులు, రైల్వే స్టేషను, ముఖ్య కూడళ్ళల్లో అర్ధరాత్రి వరకూ వ్యాపారాలు నిర్వహించే టిఫిన్, పాన్ షాపులను, చిరు వ్యాపారులను కట్టడి చెయ్యాలన్నారు. రాత్రి 11గంటల తరువాత పట్టణాల్లో ఎటువంటి వ్యాపారాలు నిర్వహించకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎవరైనా రాత్రి 11గంటల తరువాత వ్యాపారాలు నిర్వహించినా, బహిరంగ ప్రదేశాల్లో అనుమానస్పదంగా సంచరించినా వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రైల్వే స్టేషను వద్ద గత రాత్రి 11గంటల తరువాత పట్టుబడిన యువతను జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం వన్ టౌన్ సిఐ పోలీసు స్టేషనుకు తరలించి, కౌన్సిలింగ్ నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై కూడా దాడులను విస్తృతం చేయాలన్నారు. పట్టణ, గ్రామ శివార్లలోని లే-అవుట్స్, నిర్జన ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపైనా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపైనా కేసులు నమోదు చేయాలన్నారు. అంతేకాకుండా, మద్యం సేవించి వాహనాలను నడిపి, ప్రమాదాలకు కారణమవుతున్న వాహనదారుల పైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, వాహన తనిఖీలను, డ్రంకన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగు తనిఖీలు ముమ్మరం చేసి, కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీచేసారు

గజపతినగరం సిఐగా రమణ

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జీవివి రమణ బాధ్యతలు చేపట్టారు ప్రస్తుతం ఉన్న సిఐ బదిలీపై వెళ్లిన కారణంగా ఈయన బాధ్యతలు స్వీకరించారు విజయనగరం ఏసీబీ నుంచి ఇక్కడకి బదిలీపై వచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణతో పాటు రహదారి ప్రమాదాల నివారణకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు అలాగే గంజాయి మత్తు పదార్థాలు అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

టీడీపీ సీనియర్ నేత కెంబూరి రామ్మోహనరావు చిత్రపటానికి ఎమ్మెల్యే కళావెంకటరావు నివాళులు

విశాలాంధ్ర-చీపురుపల్లి: తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత,బొబ్బిలి మాజీ పార్లమెంటు సభ్యులు,చీపురుపల్లి మాజీ శాసనసభ్యులు కెంబూరి రామ్మోహనరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని చీపురుపల్లి శాసనసభ్యుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకట్రావు చీపురుపల్లిలో కెంబూరి నివాసంవద్ద రామ్మోహనరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావుతో పాటు గజపతినగరం మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు. తెలుగుదేశం పార్టీ యువజన జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున కెంబూరి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు ,జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జునతో పాటు చీపురుపల్లి టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత, కృష్ణాష్టమి ఊరేగింపు విశిష్టత పై ప్రచారం

విశాలాంధ్ర-దత్తిరాజేరు : త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వ రుల దివ్య ఆశీస్సులతో మండలం లో గల వంగర, కోమటిపల్లి, వింధ్యావాసి గ్రామాల్లో త్రైత సిద్ధాంత ం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక కమిటీ అధ్యక్షులు శంకర రావు ఆధ్వర్యంలో శనివారం త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల హిందూ ధర్మ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడి కి మాత్రమే ఊరేగింపు చేయాలని దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాం అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు, ఆయనను మాత్రమే అందరూ దైవంగా గుర్తించాలిని ప్రతీ గ్రామాలలోని వారందరికీ తెలియజేయుట కోసమే ఈ ఊరేగింపు కార్యక్రమం అని అన్నారు. పూర్వం శ్రీ కృష్ణాష్టమి 11 రోజుల పాటు చేసేవారు చివరిగా చవితి రోజున ఊరేగింపు చేసేవారని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సివిఎస్.నాయుడు, రాజప్పుడు, వంశీ, శ్రీను, కోటి, సూరిబాబు, మోహన్, ఉపేంద్ర, దుర్గారావు, భానుమతి, పుణ్యవతి, ప్రమీల,జయలక్ష్మి, పద్మ, శిరీష, లత, పవిత్ర, ఝాన్సీ, కృష్ణవేణి, కుమారి, బంగారమ్మ , చాస్మి, భక్తులు తదితరులు ప్రచారం లో పాల్గొన్నారు.

రోడ్లు, కాలువల మరమ్మతు పనులు వేగవంతం చేయండి

మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు

విశాలాంధ్ర-బొబ్బిలి: రోడ్డు మరమ్మతులు పనులు పురపాలక సంఘ చైర్ పర్సన్ సావు వెంకట మురళీకృష్ణ రావు సంబంధిత అధి కారులను ఆదేశించారు. శనివారం మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పట్టణంలో కంచరవీది, ఓంకార్ థియేటర్ రోడ్డు, అమ్మి గారి కోనేరు గట్టు తదితర ప్రాంతాల్లో పరిశీలన చేశారు.రోడ్డులో తాత్కాలిక మరమ్మతులు చేపట్టి, కాలువలు నిర్మించడానికి అంచనాలు తయారు చేయవలసిందిగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సదరు ఆదేశానుసారం యుద్ధప్రతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

క్రమబద్ధ జీవన శైలితోనే ఆరోగ్యం...

- డాక్టర్ అభినయ్

- ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి: క్రమబద్ధమైన జీవన శైలితోనే ఆరోగ్యవంతులుగా వుండగలమని ప్రముఖజనరల్ మెడిసిన్ వైద్యులు ఎల్ ఎన్ అభినయ్ .ఎం డి అన్నారు. శనివారం రోటరీ క్లబ్ మరియు ఎన్ అర్ ఐ హాస్పిటల్ సంయుక్త నిర్వహణలో క్లబ్ అధ్యక్షులు సింద్రీ శ్రీనివాసన్, కార్యదర్శి సిహెచ్ జె ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఎం అర్ ఐ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ వైద్య శిభిరానికి గుండె, మూత్రపిండాలు, కీళ్ల నొప్పులు, టి బి, జ్వరాలు, ఆస్తమా డయాబెటిస్,గ్యాస్ట్రిక్ సమస్యలు తదితర సమస్యలతో బాధపడుతున్న రోగులను డాక్టర్ అభినయ్ పరీక్షించి ఉచితంగా మందులను అందించారు అవసరమైన రోగులకు బి పి, చక్కెర స్థాయి పరిక్షలతో పాటు రక్త పరీక్షలు ఉచితం గా నిర్వహించారు దంత సమస్యలతో బాధపడుయున్న రోగులకు దంత వైద్యులు చికిత్స అందించి ఉచితంగా మందులను అందించారు. రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు మాట్లాడుతూ వైద్య శిబిరాల ద్వారా సామాన్య ప్రజలకు,పేదలకు వైద్య సేవలు అందిస్తామన్నారు. అంతర్జాతీయ రోటరీ సంస్థ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవగాహన కార్యక్రమాలతో పాటు వివిధ వ్యాధులకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నదని అన్నారు సహకారం అందిస్తున్న ఎన్ అర్ ఐ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియచేసారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి పేదలకు వైద్య సేవలు అందించేలా రోటరీ కృషిచేస్తుందని ఆయన తెలియ చేశారు అనంతరం వైద్యులను రోటరీ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు సజ్జ అప్పుల రాజు, కె నాగ రాజు, కె రామ కృష్ణ కృష్ణ మోహన్, శ్రీ హరి, ఎన్ అర్ ఐ పి అర్ ఓ అవినాష్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులంతా చిన్ననాటి నుండే క్రీడల్లో ఆసక్తి పెంపొందించుకోవాలి : మేయర్ విజయలక్ష్మి

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ ఆసక్తిని పెంపొందించుకోవడం అభినందనీయమని నగర మేయర్ విజయలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణంలో 41వ రాష్ట్ర స్థాయి జూనియర్ తైక్వాండో ఛాంపియన్ షిప్ ముగింపు సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు పథకాలను జ్ఞాపకలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు శారీరిక ఉల్లాసంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. క్రీడల పట్ల పిల్లలు ఆసక్తిని పెంపొందించే విధంగా తల్లిదండ్రులకు కూడా ప్రోత్సహించాలని అన్నారు. గెలుపొందిన విజేతలు మరింత ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయిలో కూడా మరిన్ని పథకాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. విజయనగరం క్రీడలకు ప్రసిద్ధని, అటువంటి క్రీడలను ప్రోత్సహించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో అసోసియేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి ఫొటోలుండాలి

బీజేపీ నెల్లిమర్ల నియోజకవర్గ కన్వీనర్ బూర్ల శ్రీధర్

విశాలాంధ్ర-డెంకాడ: ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుమరియు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఫొటోలతో పాటుగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోలను ఏర్పాటు చేయాలని కోరారు.

మా గ్రామ సమస్యలు పరిష్కరించండి

మంత్రి శ్రీనివాస్ కు తాండ్రంగి టీడీపీ నేతల వినతి

విశాలాంధ్ర-జామి: తమ గ్రామం లో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను పరిష్కరించాలని మండలంలోని తాండ్రంగి గ్రామ టిడిపి నేతలు శనివారం మంత్రి శ్రీనివాస్ కు విన్నవించారు. విజయనగరంలో జడ్పీ అతిథిగృహంలో మంత్రి కొండపల్లి శ్రీనివాసును టిడిపి తెలుగు యువత నాయకులు బందారు జగన్ ఆధ్వర్యంలో పలువురు నేతలు కలిశారు. ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు. తమ గ్రామ రైతులకు సంబంధించి ఏళ్ల తరబడి ఇనాం భూముల సమస్య ఉందని, వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని కోరారు. అలాగే తమ గ్రామంలో నుండి విజయనగరం కు ఆర్టీసీ బస్సు సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అంతేగాక గ్రామంలో తాగునీటి సమస్య ఉందని దీనిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మంత్రిని కలిసిన వారిలో జనసేన నాయకులు పోలుపర్తి చిన్నంనాయుడు తదితరులు ఉన్నారు.

రైతులకు యూరియా పంపిణీ

విశాలాంధ్ర -వేపాడ: మండలంలోని నీలకంఠ రాజపురం సచివాల యంలో గల రైతుబరోసా కేంద్రంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. శనివారం గ్రామ సీనియర్ నాయకులు ఎంపీటీసీ సభ్యులు మాజీ జెడ్పిటిసి వేచలపు వెంకట చినరామరాయుడు చేతుల మీదుగా రైతులకు 87 యూరియా బస్తాలు పంపిణీ చేయగా రైతులు వారి వరి పొలాలకు యూరియాను వేసేందుకు సిద్ధమయ్యారు.ఈ పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోటివాడ దేవి, ఉప సర్పంచ్ కండిపల్లి పెదనాయుడు, కోపరేటివ్ డైరెక్టర్ వేచలపు నాని బాబు, టిడిపి నాయకులు వేచలపు జగ్గుబాబు, రైతులు రైతుబరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర -విజయనగరం: రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్ఆర్ఐ. వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం జిల్లా పరిషత్ అతిథి గృహంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో మంత్రిని కలసి తమ సమస్యలను విన్నవించారు. వాటి పరిష్కారానికై సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

అంబేద్కర్ స్మృతివనంపై దాడి అమానుషం

దళిత నేత జైహింద్ ధ్వజం

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : విజయవాడలోని స్వరాజ్య మైదానంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం రీచర్చ్ సెంటర్ గత ప్రభుత్వం నిర్మించింది. దీన్ని ఓర్వలేని కొందరు దురుద్దేశంతో శిలాఫలకంపై ఉన్న పేర్లు తొలిగించి చిందరవందర చేయడం దుర్మార్గమని నిందితులను శిక్షించాలని దళిత నేతలు పీరుబండి జైహింద్ కుమార్.కొమ్ముసోములు.పి.నర్సింహమూర్తి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరశన కార్యక్రమం చేపట్టారు.విశ్వజ్ఞాని అంబేద్కర్ కీర్తి విశ్వమంతా వ్యాపిస్తుంటే కులవాదులు ఇలాంటి దుర్మార్గాని ఒడిగట్టడం సిగ్గుమాలిన చర్యగా అబివర్ణించారు. దోషులను శిక్షించి విగ్రహంనకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అలమండ మహేష్, దాలిరాజు, అప్పారావు, గురువులు, షణ్ముకరావు. ఉదయభాస్కర్ తదితరులు పాల్గోన్నారు.

రైతుల ధాన్యం రవాణా చార్జీల చెల్లింపునకు త్వరలోనే మోక్షం

మంత్రి, ఎమ్మెల్యేల చే పంపిణీ చేస్తామంటున్న టీడీపీ నేతలు

విశాలాంధ్ర-జామి: మండలంలోని 2021లో ప్రభుత్వానికి ధాన్యం సరఫరా చేసిన రైతులకు రవాణా, చార్జీలు,కళాసీచార్జీల కింద జామి,అన్నంరాజుపేట సొసైటీలతకు దాదాపు 20 లక్షలకు పైగా నిధులు ఆయా సొసైటీల ఖాతాలలో జమ అయ్యాయి. వీటిని రైతులకు చెక్కుల రూపంలో అందిస్తామని సొసైటీ అధికారులు చెబుతున్నారు. అయితే ఈచెల్లింపుల చెక్కులను తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేల చేతుల మీదుగా రైతులకు అందజేయాలని మండలంలోని టీడీపీ నేతలు కోరుతున్నారు. దీంతో ఇప్పటికే జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎన్‌కోట ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారిని పంపిణీకి రావాలని నేతలు కోరారు. త్వరలోనే పంపిణీకి సంభందించి ఒక తేదీని ఖరారు చేయనున్నారని మండల పార్టీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు, ప్రధాన కార్యదర్శి వర్రిరమణలు తెలిపారు. ఇదిలా వుండగా తాము చెక్కులను పూర్తిగా సిద్దం చేసామని, ప్రారంభం కాగానే అందరికీ అందజేస్తామని సొసైటీ అధికారులు చెబుతున్నారు. స్టేటస్కో ఆర్డర్లు పటిష్టం చేయండి

హైకోర్టు స్టేటస్ కో-ఆర్డరును అమలుపరచాలి...

ఎమ్మార్వో అరుణకుమారి కి వినతిపత్రం దాఖలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట రెవిన్యూ పరిధిలో గాయత్రి మాత అమ్మవారి దేవస్థానానికి వెనుకభాగంలో వున్న బాబు చెరువుకు సంబంధించి కొందరు రియల్ ఎస్టేట్ బ్రోకర్స్, రాజకీయ నాయకులు అండదండలతో ఈ బాబు చెరువును లే-అవుట్ వేసి ప్లాటుగా విభజించి క్రయ విక్రయాలు విచ్చలవిడిగా జరుపుతున్నారు. అందువల్ల సదరు చెరువు విషయమైన సన్యాసి శెట్టి హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు వారు సదరు చెరువుపై స్టేటస్కో ఆర్డరు తే గత నెల 22న ఇచ్చారు. అలాగే కోర్టు వారు తమకు కూడా ఒక కాపీని పంపియున్నామని మాకు తెలియజేశారు. అందువల్ల తాను ఈ విషయమై ప్రెస్‌మీట్ లో వివరించామన్నారు. అందువల్ల సదరు చెరువుపై తమరు ఏవిధమై చర్యలు తీసుకోక పోవడంచే హైకోర్టు వారు ఇచ్చిన స్టేటస్కో ఆర్డరు వున్నప్పటికీ యధావిధిగా సదరు చెరువులోని భూమి క్రయ విక్రయాలు జరుపుటకు అవకాశమువున్నందున తమరు వెంటనే బాబు చెరువు భూమి పై హెచ్చరిక బోర్డులు పెట్టి సదరు భూమిని వివాదాస్పద భూమిగా నమోదు చేసి సదరు భూమిపై ఏవిధమైన లావాదేవీలు జరుపకుండా హెచ్చరించవలసినదిగా ఎమ్మార్వో అరుణ కుమారిని సామాజిక కార్యకర్త హెచ్ సన్యాసి శెట్టి కోరారు. హైకోర్టువారు ఇచ్చిన స్టేటస్ కో-ఆర్డరును అమలుపరచవలసినదిగా అభ్యర్థించారు.

ఘనంగా యూటిఎఫ్ అవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-జామి: మండల కేంద్ర మైన జామి లో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంపీపీ స్కూల్ అల్లు వీధి లో పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయులు చలుమూరి సత్యనారాయణ మాస్టారు వచ్చి పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా జామి మండలంలో యుటిఎఫ్ నిర్మాత కొల్లి సూర్యనారాయణ తన సందేశాన్ని వివరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జేఏవిఆర్ కె ఈశ్వర్ రావు హాజరై కార్యక్రమాన్ని నడిపించడం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వర్ రావు మాస్టారు మాట్లాడుతూ డిసెంబర్ నెల లో కాకినాడ లో నిర్వహించే 50 సంవత్సరాల యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలకు మన మండల ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో హాజరు అవ్వాలని కోరడం జరిగింది. మరో సీనియర్ కార్యకర్త అయిన బి.చంద్రరావు మాస్టర్ జిఓ నెంబర్ 117 యొక్క ఫలితాలు రాబోయే రోజుల్లో ప్రాథమిక విద్య పరిస్థితి గూర్చి వివరించడం జరిగింది. కార్యక్రమంలో సుమారు 20 మంది ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొనీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఉపాధ్యాయునికి యుటిఎఫ్ మండల శాఖ తరపున ధన్యవాదాలు తెలియజేసుకున్నారు.

కామ్రేడ్ రామచంద్రరావు మృతి తీరని లోటు...

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు



విశాలాంధ్ర-విజయనగరం: ఉమ్మడి రాష్ట్రంలో సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్గం భవన్ ఆఫీసు కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ రామచంద్ర రావు మృతి పట్ల సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు సంతాపం తెలిపారు. పార్టీ కార్యాలయ కార్యదర్శిగా, కోశాధికారిగా రామచంద్రరావు విధి నిర్వహణలో అందరి మన్ననలందుకున్నారని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

జనసేనలోకి వచ్చి సంవత్సరం పూర్తి...

మాజీ మంత్రి పడాల అరుణ

విశాలాంధ్ర-గజపతినగరం: మాజీ మంత్రి జనసేన పార్టీ పిఏసి సభ్యు రాలు పడాల అరుణ జనసేన పార్టీలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా శనివారం వారి స్వగృహం నందు కార్యకర్తలు నడుమ స్వీట్లు తినిపించుకొని ఘనంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మునకాల జగన్నాధ రావు(జగన్) నిర్వహణ కమిటీ సభ్యులు మామిడి దుర్గాప్రసాద్ సీనియర్ నాయకులు మండల లక్ష్మీనాయుడు, గేదెల చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

రేడియాలజీ అధునాతన అనువర్తనాలపై అవగాహన

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఆరోగ్య రంగంలో రేడియాలజీ అధునాతన అనువర్తనాల గురించి విజయ మెడికల్ చీఫ్ టెక్నాలజిస్ట్ జె.శ్రీనివాసరావు వివరించారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆధునిక వైద్యంలో రేడియాలజీని ఉపయోగించడం, వ్యాధిని ముందస్తుగా గుర్తించడంలో అధునాతన ఇమేజింగ్ టెక్నాలజీల ప్రభావం గురించి ఆయన వివరించారు. ఆరోగ్య సంరక్షణలో రేడియాలజీ ఆవిష్కరణలు రోగి ఫలితాలను ఎలా మెరుగుపరుస్తుందనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎన్.ఆచార్యులు, డాక్టర్ నూకరాజు, ఆసిఫ్, అమిత్, ప్రతిభతోపాటు రేడియాలజీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా యూటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-గజపతినగరం : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తయిన సంద ర్భంగా శనివారం గజపతి నగరం చంపావతి బ్రిడ్జి వద్ద నుండి జిల్లా కోశాధికారి చింత భాస్కరరావు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ అల్లు శంకర్రావు రాష్ట్ర కౌన్సిలర్ కిల్లాడ అప్పారావు ఆధ్వర్యంలో యుటిఎఫ్ జండా ఆవిష్కరణ జరిగింది అనంతరం ఉపాధ్యాయులు అందరూ స్వీట్లు పంచుకుంటూ శు భాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమానికి గజపతినగరం బొండపల్లి మెంటాడ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెద మజ్జి శ్రీనివాసరావు కొండపల్లి సత్యనారాయణ లంక జగదీష్ ముగడ రమేష్ కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీతం కళాశాల లో మేథో సంపత్తి హక్కులు (ఐపిఆర్) పై సదస్సు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక సీతం కళాసాల లో , డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆద్వర్యంలో మేథోసంపత్తి హక్కులు (ఐపిఆర్) చట్టాలు , వాటి ప్రాముఖ్యత కోసం , ఉపాధి అవకాశాల కోసం విధ్యార్దులకు అవగాహన సధశ్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన వివేక్ సింగ్, (ఐపి అటార్నీ &హెడ్- ఐపి ప్రాసిక్యూషన్ (ప్రాక్టీస్) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేధో సంపత్తి హక్కులు చట్టాల ద్వారా మనం సాధించిన నూతన ఆవిష్కరణలకు , మన మేధో సంపత్తికి రక్షణ కల్పించడం తో పాటు వాటి నుంచి ప్రయోజనాలు కుడా పొందవచ్చునన్నారు. మేధో సంపత్తి హక్కులు లో పేటెంట్లు, కాపీరైట్‌లు , ట్రేడ్ మార్కులు , వాణిజ్య రహస్యాలు , భౌగోళిక సూచనలు వంటి వాటి పై అవగాహణను విధ్యార్దులకు కల్పించారు. ఈ ఐ పి ఆర్ హక్కుల ద్వారా ఇంజనీరింగ్ విద్యార్ధులకు పేటెంట్ ఎగ్జామినర్ గా, ఐపి కన్సల్టెంట్ గా , టెక్నాలజీ ట్రాన్స్ఫర్ స్పెషలిస్ట్ గా ఉధ్యోగ అవకాశాలు పొందవచ్చునని అన్నారు మరియు మేనేజ్మెంట్ విద్యార్ధులక ఐపి మేనేజర్ , ఐపి లీగల్ అడ్వైజర్ , లైసెన్సింగ్ మేనేజర్ వంటి ఉధ్యోగ అవకాశాలు పొందవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో సీతం విధ్యా సంస్దలు డైరెక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ ఐపిఆర్ హక్కుల పై అవగాహణ ప్రతి విధ్యార్ధికి అవసరమని అన్నారు. మేధోపరమైన ఆస్తులను రక్షించడం మరియు పరపతి పొందడం, ఆవిష్కరణ వ్యాపార విజయానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతం కళాసాల డీన్ డా?నరేంద్ర మాట్లాడుతూ విద్యార్ధులు ఈ సదస్సు ను ఉపయోగించుకుని నూతన ఆవిష్కరణాలను సృష్టించాలని కోరారు. కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ హెచ్ ఓ డీ డా, యస్ వరూధిణీ, కళాసాల ఉపాధ్యాయులు, విధ్యార్దిని విద్యార్ధులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదివాసి దినోత్సవం

విశాలాంధ్ర-రాజాం : రాజాం మున్సిపాలిటీ పరిధి తిమ్మయ్యపేట గిరిజన గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు జరిగాయి. ప్రభావతి జాగృతి ట్రస్ట్ వ్యవస్థాపకుడు సప్పటి వసంతరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో యువతీ యువకులు ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా వైద్యశిబిరం జరిగింది. బట్టలు పంపిణీ చేసారు.సీనియర్ సిటిజన్లకు సన్మానం జరిగింది. నర్సింగ్ విద్యార్థులకు పుస్తకాలు అందజేసారు. వసంతరావు గత కొన్నేళ్లుగా గ్రామాన్ని దత్తత తీసుకుని, గ్రామాభివృద్ధికి, ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తున్నారు. పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వేడుకల్లో గ్రామ పెద్దలు ఆమెటి బలరాం, పాలవలస రాము, బొండపల్లి రవి,కార్తీక్, పాలవలస లక్ష్మి, రాజాం రెడ్ క్రాస్ ఛైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, మున్సిపల్ శానిటరీ ఇనెస్పెక్టర్ సిహెచ్ ప్రసాద్, టీడీపీ నాయకులు నంది సూర్యప్రకాశరావు, గురవాన నారాయణరావు,నాగరాజు, నల్లా శ్రీనివాసరావు, శాసపు రమేష్ నాయుడు,మానవత సంస్థ ప్రతినిధి ఉల్లాకుల నీలకంఠేశ్వరయాదవ్, జర్నలిస్ట్ భీంపల్లి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు పోతేగానీ పట్టించుకోరా?

రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనుల్లో భద్రతాలోపంపై పలువురి ఆగ్రహం

విశాలాంధ్ర-చీపురుపల్లి : ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ కనీస భద్రతా చర్యలు లేకుండా చీపురుపల్లి లో జరుగుతున్న రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణపు పనులు పట్ల స్థానిక ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండేళ్లుగా నత్త నడక కొనసాగుతున్న పనులు కారణంగా ఇప్పటికే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా నిర్మాణపు పనుల్లో కనీస భద్రతా చర్యలు హెచ్చరిక బోర్డులు లేకుండా ఇష్టానుసారంగా గోతులు తవ్వి వదిలేయడంతో ఈ క్షణం ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తవ్వి వదిలేసిన గోతులలో ఇనుప చువ్వలు కూడా అమర్చడంతో పొరపాటున గోతిలో పడితే ప్రాణాలుపోవడం ఖాయం అంటూ పలువురు భయాం దోళనకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో సైతం తవ్వి వదిలేసిన గోతులు వద్ద హెచ్చరిక బోర్డులు గాని, లైటింగ్ ఏర్పాట్లు గాని కనీసం కానరాకపోవడంతో ఆ రోడ్డులో ప్రయాణించే ప్రయాణికులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా బూతులు గల ప్రాంతం వద్ద బురదమయం కావడంతో పాదాచార్ల సైతం ఆ రోడ్డులో ప్రయాణించడానికి ఇబ్బందులు గురవుతున్నారు. నిర్మాణపు పనులు నత్త నడకగా కొనసాగుతూ ఉండడంతో విజయనగర, రాజాం మధ్య నిత్యం ప్రయాణాలు కొనసాగిస్తున్న వందలాది మంది ప్రయాణికులు రోజు నరకయాతన పడుతున్నారు. విజయనగరం నుండి రాజాం వెళ్ళవలసిన ప్రయాణికులు చీపురుపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ లో దిగి అక్కడ నుండి కాలినడకన లేదా ఆటోల ద్వారా సుమారు రెండు కిలోమీటర్లు ప్రయాణించి చీపురుపల్లి రైల్వే స్టేషన్ వద్ద రాజాం వైపు వెళ్లే బస్సులను చేరుకుంటున్నారు, అదేవిధంగా రాజాం వైపు నుండి విజయనగరం వెళ్లవలసిన ప్రయాణికులు కూడా చీపురుపల్లి రైల్వే స్టేషన్ వద్ద దిగి సుమారు రెండు కిలోమీటర్లు కాలినడకన లేదా ఆటోల ద్వారా చీపురుపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ చేరుకుని అక్కడ నుండి విజయనగరం వెళ్లవలసిన బస్సులను అందుకుంటున్నారు. గత రెండేళ్లుగా పడుతున్న ఈ నరకయాతన నుండి సంబంధిత అధికారులు తమకు విముక్తిని కల్పించాలని అధికారులను వేడుకుంటున్నారు. అదేవిధంగా నిర్మాణం జరిగే ప్రాంతంలో తవ్వి వదిలేస్తున్న గోతులు వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.

సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరీల శిక్షణ పూర్తి

విశాలాంధ్ర-వంగర: సర్పంచులు, పంచాయతీ సెక్రటరీల శిక్షణా కార్యక్రమం శనివారంతో పూర్త యింది. మండలంలో 29 గ్రామసర్పంచులు, కార్య దర్శులు విధులు బాధ్యతలు పరిపాలనలో తగు జాగ్రత్తలు తీసుకుని, ప్రజలకు సేవలందించాలని ఎంపిడిఒ సాల్మన్ రాజు పేర్కొన్నారు. సర్పంచులు, గ్రామపంచాయతీ సెక్రటరీలకు మూడు రోజుల శిక్షణ నిచ్చారు. గురువారం నుండి శనివారం వరకూ మండల పరిషత్ సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచులకు, కార్యదర్శు లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొని పంచాయతీ పాలన పై పలుసూచనలు చేశారు. శిక్షణా కార్యక్రమంలో పంచాయతీ నిర్వహణ, స్వరూప స్వభావం, గ్రామసభలు, పంచాయతీ ఆదాయం పన్నుల చెల్లింపులు తదితర అంశాలపై ఎంపిడిఓ సాల్మన్ రాజు,ఇఒపిఆర్‌డి ఎల్.త్రినాధ్, ట్రైనీ పీ ఎస్ లు వి.సన్యాసిరావు, జీ.జీవన్ దగ్గన్ శిక్షణ నిచ్చారు.మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో ముఖ్యంగా శానిటేషన్ అండ్ సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్లు (ఎస్‌డబ్ల్యుపిసి), గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2024-25, వీధి దీపాల నిర్వహణ (ఎల్ఇడి) వంటి మూడు అంశాలపై దృష్టి సారించటం వాటి నిర్వహణపై వలు సూచన లు చేశారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి (పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం మరియు అటవీ) పవన్ కళ్యాణ్ నిర్ణయించిన లక్ష్యాల ప్రకారం, 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలులో భాగమే ఈ శిక్షణ ప్రధాన ధ్యేయంగా వీటినిర్వహణ కోసం పూర్తిగా వారు వీరికి శిక్షణా కార్యక్రమంలో అమలు,తీరు, తెన్నుల మీదను వివరించారు. అంతేకాక పంచాయతీ నిధులు ఫ్రాడ్ చేసిందీ,ఎంత తప్పో,ఖర్చు చేయకుండా నిధులను అకౌంట్లో వ్యర్థంగా నిధులు మురగపెట్టటం అంతే తప్పని ఎంపిడిఓ సాల్మన్ రాజ్ హెచ్చరిం?సర్పంచ్ ల,పంచాయతీ సెక్రటరీలశిక్షణ కార్యక్రమం వెలవెల బోయిందని చెప్పకతప్పదు. పంచాయతీల అభివృద్ధి కోసం వంగర మండలంలోని వివిధ పంచాయితీల సర్పంచ్‌లకు, పంచాయితీ కార్యదర్శులకు నిర్వహిం చిన శిక్షణసమావేశం గత మూడురోజుల జరిగిన శిక్షణా కార్యక్రమంనకు ప్రతీ రోజు ఒకరిద్దరు తప్ప పూర్తిగా సర్పంచులు హాజరుకావడం కనిపించలేదు. వంగర మండలంలో మొత్తం 29 పంచాయతీలకు గాను, శుక్ర, శనివారం కూడా నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి సర్పంచ్ లు దుమ్మా కొట్టారు. శనివారం కేవలం 29 గ్రామ పంచాయతీలకు గాను కేవలం రెండు గ్రామ పంచాయితీల సర్పంచులు మాత్రమే హాజరు కాగా పంచాయతీ సెక్రటరీలు కొంత మేరకు హాజయ్యారు. ఈ రోజుతో శిక్షణ కార్యక్రమం పూర్తయింది.

ఆర్టీసీ కార్గో పార్సిల్ సర్వీస్ అదనపు భవనం ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పార్సిల్, కొరియర్ విభాగంను విజయనగరం జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చింతా రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల కోరిక మేరకు పార్సిల్, కొరియర్ బుకింగ్, డెలివరీ కౌంటర్ ఎక్కువ కాలం వేచి ఉండకుండా సమయాన్ని ఆదాచేయుటకు మరియు వేగవంతమైన మెరుగైన సేవలను విస్తృత పరచుకొని తద్వారా కార్గో ఆదాయమును పెంచుకునేందుకు ఈ నూతన కౌంటర్ ను ఏర్పాటు చేశామన్నారు అలాగే ఆర్టీసీ పార్సెల్, కొరియర్ సర్వీసును ప్రజలందరూ వినియోగించుకుని తమ యొక్క వస్తువులను అతివేగముగా వాటి యొక్క గమ్యస్థానాలకు చేరుకునే విధంగా ఏపీఎస్ఆర్టీసీ నందు ఎక్కువగా మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు .కావున ఆర్టీసీ సేవలను ప్రజలందరూ వినియోగించుకుని తద్వారా ఆర్టీసీని మరియు పార్సిల్, కొరియర్ విభాగమును ఆదరిస్తారని కోరారు అదేవిధంగా 2023-2024 ఆర్టీసీ పార్సెల్ ద్వారా 987 లక్షల ఆదాయం సాధించడం ద్వారా గత ఆర్థిక సంవత్సరం కంటే సుమారు 200 కోట్ల పైచిలుకు ఆదాయాన్ని గణనీయంగా పంచగ లిగామని తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద చూస్తే 22% ఆర్థిక అభివృద్ధి తో రాష్ట్రం లోనే మన జోన్1 ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జోనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే వెంకటరాజు ,జిల్లా ప్రజా రవాణా అధికారి సి.హెచ్. అప్పలనారాయణ, జోన్ కమర్షియల్ మేనేజర్ బి. అప్పలనాయుడు , రీజియన్ మెకానికల్ ఇంజినీర్ కే. శ్రీనివాసరావు, డిపో మేనేజర్ జై.శ్రీనివాసరావు, కమర్షియల్ మేనేజర్ హెచ్ దివ్య , సివిల్ ఇంజనీర్ శ్రీనివాస్ , ఎలక్ట్రికల్ ఇంజనీర్ నాయుడు, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

చింతాడలో వైసీపీకి భారీ షాక్

టీడీపీలోకి చేరనున్న మాజీ సర్పంచ్ పద్మ

విశాలాంధ్ర-జామి: ఎన్నికలలో భారీ ఓటమి చెందిన వైసీపీ అధిష్టానం తన క్యాడర్‌ను సైతం కాపాడుకోలేని పరిస్థితిలో ఉన్నారు. ఎన్నికలముందు అనేకమంది టీడీపీవైపు వెళ్లినా ధీమాగా ఉన్న వైసీపీ చివరకు భారీమూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. తాజాగా గ్రామా లలో వైసీపీకి ప్రధాన నేతలుగా ఉన్న వారు టీడీపీవైపు చూస్తున్నారు. అందులో భాగంగా చింతాడ గ్రామ మాజీ సర్పంచ్ కెంగుం పద్మ, సీనియర్‌నేత దండునాయుడు దంపతులు నేడు తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. చింతాడ గ్రామంలో కీలకమైన నేతలుగా ఉన్న వీరు టీడీపీలోకి చేరడంతో గ్రామంలో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరినట్లయింది. ఆదివారం ఉదయం చింతాడలో స్థానిక ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి సమక్షంలో పద్మ దంపతులతోపాటు వారి అనుచరులు టీడీపీ కండువాలను కప్పుకోనున్నారు.

భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

విశాలాంధ్ర-రాజాం: శ్రావణమాసం కావడంతో పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున ఆలయాలకు చేరుకుని కుంకుమ పూజలు చేసారు. ఆలయాల నిర్వాహకులు కూడా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసారు.నవదుర్గ అమ్మవారికి వెండికవచం తో అలంకరణ స్థానిక శ్రీ నవదుర్గ అమ్మవారి కి పలువురు భక్తులు ఇచ్చిన విరాళాలతో సుమారు 6 కిలోల బరువు గల వెండి కవచధారణ జరిగింది.శుక్రవారం ఉదయం 6 గంటలకు ఆలయం ధర్మకర్త వానపల్లి నర్సింగరావు సమక్షంలో అర్చకులు రామాయణ శ్రీనివాస శర్మ ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి అలంకరణ గావించారు. కార్యక్రమానికి పలువురు భక్తులు, సాయి భక్తులు హాజరయ్యారు. మహిళలు ఆలయంలో కుంకుమ పూజలు చేసారు. పెద్దసంఖ్యలో భక్తులు చేరుకోవడంతో రద్దీ లేకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ప్రక్కనే ఉన్న శ్రీ సరస్వతి దేవి అమ్మవారి ఆలయంలో అర్చకుడు రంపా రామచంద్రశర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు జరిగాయి. భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారులను దర్శించుకున్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో షాపుల వేలంలో ఒక షాపునకు పాటదార ఖరారు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన షాపుల బహిరంగవేలంలో ఒక షాపునకు పాటదారునికి ఖరారు చేయడమైనదని సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు తెలిపారు. నగరంలోని రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో 22 షాపులు, కొత్త పాత ఐడిఎస్ ఎంపి షాపింగ్ కాంప్లెక్స్ లో ఖాళీగా ఉన్న షాపులకు బహిరంగవేలం నిర్వహించారు. అయితే ఐడియస్ ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ లో ఉన్న మూడో నెంబర్ షాపునకు మాత్రమే ఇద్దరు పాటదారులు పాల్గొనగా అందులో ఒకరు షాపును ఖరారు చేసుకున్నారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ తిరుమలరావు మాట్లాడుతూ ఈరోజు జరిగిన బహిరంగ వేలంలో ఒక షాపు పాటను ఖరారు చేసామని మిగిలినవి ఖరారు అయినంత వరకు ప్రతి శుక్రవారం బహిరంగవేలం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఓ. శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

భారత చైతన్య యువజన పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం

విశాలాంధ్ర విజయనగరం రూరల్ : భారత చైతన్య యువజన పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్త పర్యటణ లో భాగంగా శుక్రవారం ఆయన విజయనగరం విచ్చేశారు. పట్టణంలోని పలు దేవాలయాలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ జిల్లా స్థాయి నాయకులు జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటించి పార్టీ బలోపేతం అయ్యేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రామ, మండల, వార్డు స్థాయి కమిటీలు వేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, రాజగోపాల్ స్వామి దేవాలయం, శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర, అర్ధనారీశ్వర ఆలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఇసరపు శేఖర్ యాదవ్, పడగల శ్రీనివాస్ యాదవ్, పాలి సురేష్ యాదవ్, బావిశెట్టి రమణబాబు, శివ మాస్టర్, చక్రవర్తి, చిన్నప్పన్నదొర, శేషు, కే శ్రీను యాదవ్, తదితరులు పాల్గొన్నారు.